ఆదాయం ఉన్నా.. అరకొర సిబ్బందే!

ఫలితంగా మార్కెట్ చెక్‌పోస్టుల ఆదాయంపై ప్రభావం

రెగ్యులర్ ఉద్యోగులను నియమిస్తే ఆదాయం పెరిగే అవకాశం

ఇల్లెందు రూరల్, జూన్ 21: చెక్‌పోస్టుల వద్ద పూర్తిస్థాయి సిబ్బంది లేకపోవడంతో ఉన్న ఉద్యోగులపై పనిభారం పడుతున్నది. చెక్‌పోస్టుల నిర్వహణ ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతున్నా.. అందుకు అనుగుణంగా ప్రభుత్వం రెగ్యులర్ పోస్టులు భర్తీ చేయకపోవడం.. అవుట్ సోర్సింగ్ సిబ్బందితో నెట్టుకురావడంతో ఆ ప్రభావం ఆదాయ మార్గాలపై పడుతున్నది. ఇల్లెందు మండలం సుదిమళ్ల చెక్‌పోస్టు పరిధిలో పన్నెండేళ్లలో రూ.3,11,61,266 ఆదాయం సమకూరింది. కాగా.. రెండు నెలల్లోనే సుమారు రూ.20 లక్షల ఆదాయం దాటింది. ప్రస్తుతానికి ఉన్న సిబ్బంది, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులతో చెక్‌పోస్టు నిర్వహణ కొనసాగితేనే రూ.20 లక్షల ఆదాయం దాటింది. అదే పూర్తిస్థాయిలో సిబ్బంది ఉంటే ప్రభుత్వానికి మరింతగా ఆదాయం పెరిగే అవకాశం ఉంటుంది. అలాగే ప్రధాన కూడలిలో చెక్‌పోస్టు ఉండడం వల్ల ఇల్లెందు మార్కెట్ యార్డుకు మేజర్ ఆదాయ వనరుగా మారింది. వీటిన్నింటినీ దృష్టిలో ఉంచుకుని చెక్‌పోస్టులకు రెగ్యులర్ పోస్టులతోపాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లైతే మరింతగా ఆదాయం పెరిగే అవకాశం ఉంటుంది. ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

వసతి గృహాలకు వచ్చేలా చూడాలి

మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో

పాల్వంచ, జూన్ 21: గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలు, వసతి గృహాలు, పోస్ట్ మెట్రిక్, ప్రీ మెట్రిక్ పాఠశాలల్లోని విద్యార్థులంతా సోమవారం నాటికి హాజరయ్యేలా హెచ్ఎంలు, వార్డెన్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ పీవో రాహుల్ ఆదేశించారు. పాల్వంచలోని పోస్ట్ మెట్రిక్ బాలికల పాఠశాలను, గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహాన్ని శనివారం సందర్శించారు. హాస్టళ్లలోని గదులు, డార్మెటరీ, డైనింగ్ హాల్, బాత్‌రూంలు, వంట గది, వసతి గృహాల్లోని పరిసరాలను పరిశీలించి సూచనలు చేశారు.

కొత్త పోలింగ్ కేంద్రాలను గుర్తించండి

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వేణుగోపాల్

అశ్వారావుపేట, జూన్ 21: మండలంలో 1200 మందికి పైగా ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలను సర్దుబాటు చేయాలని తహసీల్దారులను ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి, అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ ఆదేశించారు. కొత్త పోలింగ్ కేంద్రాలను గుర్తించాలన్నా. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శనివారం తహసీల్దారులతో, బూత్ లెవెల్ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఓటర్ల సర్దుబాటు, కొత్త పోలింగ్ కేంద్రాల గుర్తింపుపై మార్గనిర్దేశనం చేశారు. తహసీల్దారులు సీహెచ్‌వీ రామకృష్ణ, గన్యా, సంధ్యారాణి, పుల్లారావు, నయాబ్ తహసీల్దార్ హుస్సేన్, మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే జారే

అశ్వారావుపేట/ అశ్వారావుపేట రూరల్, జూన్ 21: మండలంలోని వివిధ గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పాఠశాలల ప్రహరీ గోడలు తదితర అభివృద్ధి పనులను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శనివారం ప్రారంభించారు. అశ్వారావుపేట మున్సిపల్ పరిధిలోని పేరాయిగూడెంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆవరణలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. మార్చురీ భవనాన్ని ప్రారంభించారు. ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, పంచాయతీరాజ్ డీఈఈ శ్రీధర్, ఏఈ అక్షిత పాల్గొన్నారు.

అపరిచితులకు సహకరించవద్దు

మణుగూరు టౌన్, జూన్ 21: గ్రామాల్లోని ప్రజలు మావోయిస్టులకు సహకరించవద్దని మణుగూరు సీఐ నాగబాబు అన్నారు. ఎస్సీ ఆదేశాల మేరకు మండలంలోని బుగ్గ గ్రామంలో పోలీసుల విలేజ్ విజిట్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ప్రజలతో మాట్లాడుతూ.. ప్రజలు అభివృద్ధిని అడ్డుకునే మావోయిస్టులకు సహకరించవద్దని తెలిపారు.

రామయ్య ప్రసాదం విక్రయాలకు ఆన్‌లైన్ సేవలు

భద్రాచలం, జూన్ 21: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం డిజిటల్ సేవల వినియోగంలో భాగంగా ఫెడరల్ బ్యాంకు దేవస్థానానికి సమర్పించిన క్రియాస్క్ మిషన్ ప్రారంభోత్సవాన్ని ఇప్పటికే ఆలయ ఈవో రమాదేవి ప్రారంభించారు. భక్తులు ఆన్‌లైన్ ద్వారా ప్రసాద విక్రయాలు, అర్చన తదితర వాటిని ఆన్‌లైన్‌లో శనివారం నుంచి విక్రయించుకుంటున్నారు. ఈ విధానంతో భక్తులు సులభంగా ఆన్‌లైన్ ద్వారా ప్రసాదాలు పొందవచ్చని ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఈ రవీంద్రనాథ్, ఏఈవో భవానీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

ఇప్పుడు మనదంతా ఉరుకులు పరుగుల జీవితం. ఉదయం నిద్ర లేచినప్పటి నుంచి రాత్రి పడుకునేంత వరకూ అనేకానేక పనులు, ఒత్తిళ్లు, ఆలోచనలు, ఆందోళనలు. వీటి కారణంగా పుట్టుకొచ్చే ఆరోగ్య సమస్యలు. వీటి నుంచి మన శరీరాన్ని, మనసును కాపాడే ఏకైక ఆయుధమే యోగా. క్రమం తప్పకుండా యోగా చేస్తే.. శారీరక-మానసిక ఆరోగ్యం మెరుగవుతుంది. యోగాతో రక్తపోటు.. బరువు తగ్గుతుందని, కొన్ని రకాల వ్యాధుల నుంచి దూరంగా ఉండవచ్చని, సుఖ నిద్ర ఉంటుందని, శ్వాసపై నియంత్రణ సాధించవచ్చని, భావోద్వేగాలు అదుపులో ఉంటాయని, ఏకాగ్రత పెరుగుతుందని.. ఇలా ఎన్నెన్నో ఉప'యోగా'లున్నాయని నిపుణులు చెబుతున్నారు. అందుకే, శనివారం యోగా డేలో జిల్లావ్యాప్తంగా న్యాయమూర్తులు, న్యాయవాదులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, అధికారులు, ఉద్యోగులు, యువత.. ఇలా అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. 'యోగా డే'ను విజయవంతం చేశారు.

– 'నమస్తే' నెట్‌వర్క్, జూన్ 21:

కొత్తగూడెం టౌన్: యోగాసనాలు చేస్తున్న జడ్జీలు, న్యాయవాదులు

భద్రాచలం : యోగా చేస్తున్న పీవో, ఎమ్మెల్యే

లక్ష్మీదేవిపల్లి: యోగా చేస్తున్న బెటాలియన్ సిబ్బంది

సింగరేణి: యోగా డేలో సింగరేణి డైరెక్టర్

దమ్మపేట: యోగా చేస్తున్న విద్యార్థులు

అశ్వారావుపేట టౌన్: ఉన్నత పాఠశాలలో

జైశంకర్ సర్..!

ఇల్లెందు రూరల్: నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

భద్రాచలం : జయశంకర్ సార్ చిత్రపటానికి నివాళి

ఇల్లెందు రూరల్/ అశ్వారావుపేట/ రామవరం, జూన్ 21: మలి దశ తెలంగాణ ఉద్యమానికి సరైన సైద్ధాంతిక పునాది వేసి, దానిని జనంలోకి విస్తృతంగా తీసుకెళ్లి, ఉద్యమ ఉధృతికి బాటలు వేసింది ప్రొఫెసర్ జయశంకర్ సర్. అందుకే, యావత్ తెలంగాణ ప్రజలు ఆయనను 'తెలంగా సిద్ధాంతకర్త'గా కీర్తించారు. ఆ మహనీయుడికి 14వ వర్ధంతి రోజున జిల్లావ్యాప్తంగా ప్రజలు నివాళులర్పించారు. తెలంగాణ సాధనలో ఆయన పాత్రను స్మరించుకున్నారు. ఇల్లెందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రావు, అధ్యాపకులు డాక్టర్ జి.శేఖర్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ వెంకటేశ్వరరావు, రాజు, సరిత, సురేందర్, వెంకటేశ్వర్లు, యువకుమార్ తదితరులు పాల్గొన్నారు. అశ్వారావుపేటలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలోని జయశంకర్ విగ్రహానికి మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామూర్తి, బీఆర్ఎస్ నాయకులు సత్యవరపు సంపూర్ణ, మందపాటి మోహన్‌రెడ్డి, మోటూరి మోహన్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రుద్రంపూర్‌లో జయశంకర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు సంకుబాపన అనుదీప్, గుమ్మడి సాగర్, తోట రాజు, గూడెల్లి యాకయ్య, మందుల జయరాజు, మహ్మద్ ఉమర్ ఫారూఖ్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

భద్రాచలం, జూన్ 21: భద్రాచలం నీటిపారుదలశాఖ సర్కిల్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతిని టీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. టీఎన్‌జీవోస్ కార్యదర్శి గగ్గూరి బాలకృష్ణ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. జయశంకర్ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని, తొలితరం తెలంగాణ ఉద్యమకారుల్లో ప్రొఫెసర్ జయశంకర్ సార్ పాత్ర మరువలేనిదని కొనియాడారు.

అశ్వారావుపేట: విగ్రహానికి పూలమాలలు వేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రామవరం: నివాళులర్పిస్తున్న నాయకులు

ఏజెన్సీలో మంత్రి పొంగులేటి పర్యటన

మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి

గుండాల, జూన్ 21: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండలంలో శనివారం పర్యటించారు. జగ్గుతండా నుంచి లక్ష్మీదేవిపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మామకన్నులో పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. విప్పలగుంపులో పీఆర్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందించారు. మహబుబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే బంగారు భవిష్యత్

ఆళ్ళపల్లి, జూన్ 25: విద్యతోనే బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో రూ.3కోట్ల 35లక్షలతో నిర్మించిన కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆయన మహబుబాబాద్ ఎంపీ పోరికం బాలరాం నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుతో కలిసి ప్రారంభించారు. అనంతరం 159మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు అందజేశారు.

మంత్రి సభను అడ్డుకున్న వర్షం

ఇల్లెందు, జూన్ 21: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సభను వర్షం అడ్డుకుంది. 'ఇల్లెందు నియోజకవర్గ స్థాయి స్థానిక సంస్థల ఎన్నికల శంఖారావ బహిరంగ సభ'ను కాంగ్రెస్ నాయకులు స్థానిక జేకే పాఠశాల మైదానంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. సాయంత్రం 5.15కు జరగాల్సిన సభకు జనం వచ్చారు. మంత్రి పొంగులేటి రావడానికి ముందే వర్షం కురిసింది. జనం ఒక్కసారిగా బయటకు వెళ్లిపోయారు. కొద్ది సేపటి తర్వాత అక్కడకు మంత్రి వచ్చారు. జనం లేకపోవడంతో వెనుదిరిగి వెళ్లిపోయారు.

దాడిలో గాయపడిన మహిళలకు చికిత్స

బూర్గంపహాడ్, జూన్ 21 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం ఇరవెండి అటవీ బీట్ పరిధిలో పోడు సాగు విషయంలో గిరిజన మహిళలపై అటవీ శాఖ అధికారులు దాష్టీకాన్ని ప్రదర్శించిన విషయం విదితమే. అటవీ అధికారులు, సిబ్బంది మహిళలు అని చూడకుండా విచక్షణా రహితంగా దాడి చేయడంతో గాయపడిన గిరిజన మహిళలు మడకం సునీత, మడకం నందిని, కుంజా జోగమ్మ, తాటి లక్ష్మి, శీలం చుక్కమ్మలను గ్రామస్తులు 108 వాహనంలో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి శనివారం తరలించారు. కాగా.. శుక్రవారం నాటి దాడికి సంబంధించి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుతోపాటు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే తమకు ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని పోలీసులు తెలిపారు. దీనిపై కొర్సాగుంపు గ్రామపెద్ద కోసాను అడగ్గా.. దాడిలో గాయపడిన మహిళలను ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నామని తెలిపారు. బాధిత మహిళలతో కలిసి మరోసారి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామని చెప్పారు.

భద్రాద్రి రామయ్యకు స్వర్ణతులసి పూజలు

భద్రాచలం, జూన్ 21: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారి ఉత్సవమూర్తులకు అర్చకులు శనివారం స్వర్ణతులసి పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. అనంతరం రామయ్యకు పట్టాభిషేక కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఇల్లెందు మున్సిపల్ కమిషనర్‌కు గాయాలు

ఇల్లెందు, జూన్ 21: రోడ్డు ప్రమాదంలో ఇల్లెందు మున్సిపల్ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్‌కు గాయాలయ్యాయి. ఇల్లెందు-కొత్తగూడెం ప్రధాన రహదారి లాల్‌తండా సమీపాన శుక్రవారం అర్ధరాత్రి శ్రీకాంత్ ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి బోల్తా పడింది. కమిషనర్ శ్రీకాంత్ తలకు, మెడకు గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న బొగ్గు లారీలో కొత్తగూడెం ఆస్పత్రికి, అక్కడి నుంచి ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆయనను ఇల్లెందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ పరామర్శించారు.

ఫుడ్ ఫెస్టివల్

కొత్తగూడెం అర్బన్, జూన్ 21: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వంద రోజుల కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌లోని ఫుడ్ కోర్టులో శనివారం ఫుడ్ ఫెస్టివల్‌ను అధికారులు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ సుజాత, మెప్మా పీడీ రాజేష్, ఏడీఎం చంద్రశేఖర్‌బాబు, టీఎంసీ వెంకటేశ్వర్లు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు శాంతకుమార్, సరిత, మౌలాల్ పాల్గొన్నారు.

మంచినీటి సమస్యపై స్పందించిన అధికారులు

బూర్గంపహాడ్, జనవరి 21: మండలంలోని సారపాకలోని ఓ వీధిలో తలెత్తిన మంచినీటి సమస్యపై అధికారులు స్పందించారు. మంచినీటి సరఫరా జరగడంలేదని వీధిప్రజలు శుక్రవారం మండల పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కారు ఎదుట నిరసన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. స్పందించిన మిషన్ భగీరథ డీఈ బ్రహ్మదేవ్, ఏఈ సాయి కిరణ్, పంచాయతీ ఈవో కంది మహేష్ తాగునీటి సమస్య తలెత్తిన వీధిలో గేట్‌వాల్వ్ మరమ్మతులు యుద్ధప్రాతిపదికన చేపట్టడంతో సమస్య పరిష్కరించి తాగునీటి సరఫరాను పునరుద్ధరించారు. వర్క్ ఇన్‌స్పెక్టర్ పాషా, పంచాయతీ, ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

పాల్వంచ రూరల్, జూన్ 21: మండలంలోని బసవతారక కాలనీ వద్ద కారులో తరలిస్తున్న రూ.18,82,500 విలువైన గంజాయిని రూరల్ పోలీసులు శనివారం పట్టుకున్నారు. వారు తెలిపిన వివరాలు.. రూరల్ ఎస్సై సురేష్, సిబ్బందితో కలిసి బవసతారక కాలనీ వద్ద శనివారం వాహనాల తనిఖీ చేపట్టారు. భద్రాచలం నుంచి కారు వేగంగా వస్తూ.. ఎల్ఆర్ ఇంజినీరింగ్ కాలేజీ రోడ్డులోకి వెళ్లడాన్ని ఎస్సై సురేష్ గమనించారు. ఆయన వెంటనే దానిని వెంబడించి అడ్డుకుని తనిఖీ చేశారు. కారు డిక్కీలో 37 కిలోల గంజాయి లభించింది. దీని విలువ రూ.18,82,500 ఉంటుంది. గంజాయి సహా కారును స్వాధీనపర్చుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆ కారులో ఒక పురుషుడు, ఇద్దరు మహిళలు ఉన్నారు. వారిని పోలీసులు ప్రశ్నించారు. వరంగల్ జిల్లాకు చెందిన బానోత్ వీరన్న, బానోత్ కల్పన, నర్సంపేటకు చెందిన గుగులోత్ పార్వతి కలిసి ఒడిశాలోని మల్కాన్‌గిరి నుంచి హైదరాబాద్‌కు గంజాయి తరలిస్తున్నారు. వీరికి ఒడిశాకు చెందిన రాము, రమేష్, రాకేష్, భజన్ సహకరించారు. వీరందరిపై ఎస్సై సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు సాగిస్తున్నారు.

భద్రాచలం, జూన్ 21: భద్రాచలం పట్టణంలో ఆర్‌టీఏ కార్యాలయం వద్ద ఖమ్మం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు వాహన తనిఖీలు చేస్తుండగా ద్విచక్రవాహనం అనుమానాస్పదంగా కనిపించడంతో పట్టుకొని తనిఖీ చేయగా 10.150 కిలోల ఎండుగంజాయి లభ్యమైంది. ద్విచక్రవాహనంపై సిద్ధిపేట జిల్లా తునికి బొల్లారం పట్టణానికి చెందిన బండి ప్రణీత్, గోదావరి ఖనికి చెందిన ఐలాపురం రఘుపతితో ఒరిస్సాలోని మల్కాన్‌గిరికి బైక్‌మీద వెళ్లి గంజాయి కొనుగోలు చేసి భద్రాచలం మీదుగా హైదరాబాద్ తరలిస్తూ పట్టుబడ్డారు. రెండు సెల్‌ఫోన్లు, పల్సర్ బైక్ స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.5లక్షలు ఉంటుందని తెలిపారు. గంజాయి రవాణా చేస్తే టోల్ ఫ్రీ నెంబరు 18004252523కి సమాచారం అందించాలని కోరారు. ఈ తనిఖీల్లో సిబ్బంది బాలు, సుధీర్, హరీష్, హనుమంతరావు, విజయ్‌కుమార్, వెంకట్ పాల్గొన్నారు.

గిరిజనులపై అటవీ అధికారుల దాడిని ఖండిస్తున్నాం..

మణుగూరు టౌన్, జూన్ 21: బూర్గంపాడు మండలం ఇరవెండి గ్రామంలో ఆదివాసీ గిరిజనులపై ఫారెస్టు అధికారుల దాడిని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు తెలిపారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో.. ఇది పూర్తిగా అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వ దాడిగా తెలుస్తుందని, గతంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న నాడు ఆదివాసీ గిరిజనులకు 4 లక్షల ఎకరాలకు పైగా పోడు భూముల పట్టాలు ఇచ్చిన ఘనత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మాత్రమే దక్కుతుందన్నారు. ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం అయితే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని తెలిపారు. ఈ దాడిపై ఎస్టీ కమిషన్‌కు, మానవ హక్కుల కమిషన్, గవర్నర్‌కు త్వరలో ఫిర్యాదు చేయనున్నామని పేర్కొన్నారు.

ఆదివాసీ బిడ్డలపై దాడి హేయమైన చర్య

మణుగూరు టౌన్, జూన్ 21: ఆదివాసీ బిడ్డలపై అటవీ అధికారులు దాడి చేయడం అమానుషం, హేయమైన చర్య అని బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు బోశెట్టి రవి ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు గుర్రం సృజన్ అన్నారు. శనివారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. ఇరవైండి కోసగుంపు పోడును నమ్ముకొని వ్యవసాయం చేస్తున్న ఆదివాసీ బిడ్డలపై అటవీ అధికారులు దాడి చేయడం దురదృష్టకరమని, ఆదివాసీ మహిళలని చూడకుండా కొట్టడం చాలా బాధాకరమని అన్నారు. ఆదివాసీ మహిళలను ఇబ్బందులకు గురి చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బూర్గంపహాడ్, జూన్ 21: ఆదివాసీ పోడుదారులపై ఫారెస్టు అధికారులు దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోయాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ దాడులను అరికట్టాలని తెలంగాణ రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి పున్నంచందర్ డిమాండ్ చేశారు. శనివారం బూర్గంపహాడ్‌లో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో ఆయన రైతుకూలీలతో మాట్లాడారు. ఇరవెండిలో పోడుదారులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. తోలెం మమత, కుంజా సోమక్క, సోంది గోపమ్మ, కారం నర్సింహారావు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda
బ్యాంక్ ఆఫ్ బరోడా, కొత్తగూడెం బ్రాంచ్
ఇ.నెం. 6-11-22,35, గణేష్ బస్తీ, గణేష్ టెంపుల్ దగ్గర, కొత్తగూడెం, ఫోన్ : 9494656970

లాకర్ పగులగొట్టి తెరచుట

బ్యాంక్ ఆఫ్ బరోడా, కొత్తగూడెం బ్రాంచ్,లాకర్లను అద్దెకు తీసుకుని,ఒప్పందాన్ని ఉల్లంఘించిన మా విలువైన పోషకుల సమాచారం ఇది. RBI /బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం వారి నమోదు చేయబడిన చిరునామాలలో అద్దెదారులకు పంపబడిన నోటీసులు, వ్యక్తులు/ చిరునామాలు కనుగొనబడలేదు. లేదా వదిలివేయబడినవిగా పేర్కొంటు బట్వాడా చేయబడలేదు. లాకర్ హోల్డర్లను వారి రికార్డు చేసిన చిరునామాలలో వ్యక్తిగతంగా సంప్రదించడానికి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. మరియు వారి ప్రస్తుత ఆచూకీ కనుగొనబడలేదు. అందువల్ల, ప్రత్యామ్నాయం లేకుండా క్రింద పేర్కొన్న వ్యక్తులందరికీ బ్రాంచ్‌ను సంప్రదించడానికి మరియు 3 నెలల వ్యవధిలో బ్యాంక్ బకాయిలను క్లియర్ చేయడానికి నోటీసు ఇవ్వడమైనది. లేనిపక్షంలో ది.22.09.2025 ఉదయం 11.00 గంటలకు లాకర్లను తెరిచేందుకు బ్యాంక్ వారి ఖర్చు, రిస్క్ మరియు బాధ్యతతో ముందుకు సాగుతుంది. మరియు బ్యాంక్ అద్దె చెల్లించే హక్కును వినియోగించుకుంటుంది.

బ్రాంచ్ పేరు	రుణ గ్రహీత పేరు	లాకర్ రకం	లాకర్ నెంబర్	బకాయి మొత్తం రూ
కొత్తగూడెం	వాసిరెడ్డి సురేష్ బాబు	E	5175EX0007	Rs.11859.00
కొత్తగూడెం	అంబటి శ్రీనివాసులు మరియు సుభాషిణి	A	5175AX0207	Rs.9101.06

తేది : 22.06.2025 సం/- బ్రాంచ్ మేనేజర్

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

సంక్షిప్తం

యువకుడు ఆత్మహత్య

భద్రాచలం, జూన్ 21: ఓ చిట్‌ఫండ్ కంపెనీ ఎత్తివేయడంతో కలెక్షన్ ఏజెంట్‌గా ఉన్న తనను డబ్బులు కట్టిన వారు వేధింపులకు గురిచేస్తుండడంతో ఒత్తిడి భరించలేక ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం భద్రాచలంలోని రిక్షాకాలనీలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రిక్షాకాలనీకి చెందిన గొరసా శ్రీనివాస్(36) పట్టణంలోని ఓ ప్రైవేటు చిట్‌ఫండ్ కంపెనీలో కలెక్షన్ ఏజెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కొన్ని నెలల క్రితం కంపెనీ ఎత్తేయడంతో కలెక్షన్ ఏజెంట్‌గా ఉన్న శ్రీనివాస్‌ను డబ్బులు కట్టిన ఖాతాదారులు డబ్బులు చెల్లించాలని వత్తిడికి గురిచేయడంతో ఓ లేఖ రాసి శనివారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఇసుక స్వాధీనం

దుమ్ముగూడెం, జూన్ 21: మండల పరిధిలోని గోదావరి కరకట్ట ప్రాంతంలో తహసీల్దార్ మామిడి అశోక్‌కుమార్, ఆర్ఐ వెంకటేశ్వరరావు సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఇసుక డంప్ చేసిన ప్రదేశాల్లో 40 ట్రాక్టర్ల ఇసుకను స్వాధీనం చేసుకొని పంచనామా నిర్వహించారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పైడిగూడెంలో వైద్య శిబిరం

పర్ణశాల, జూన్ 21: పర్ణశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న గౌరారం సబ్ సెంటర్ పైడిగూడెంలో శనివారం డాక్టర్ రేణుకా రెడ్డి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. గ్రామస్తులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే పాటించాలని చెప్పారు. 39 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

రాజాపురంలో ..

అన్నపురెడ్డిపల్లి, జూన్ 21: మండలంలోని రాజాపురంలో శనివారం వైద్య శిబిరాన్ని ఎర్రగుంట ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారి డాక్టర్